నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
సోమవారం 16 మార్చి 2026 పేజీలు 12

## నేడు మిలాద్..ఉన్..నబి..

### విశ్వ శాంతి కోసం అల్లాహ్ జన్మించిన రోజు

4 లో



**పెనుమూరు, మేజర్‌న్యూస్,** ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం ప్రవక్త మహమ్మద్ ను విశ్వ శాంతి కోసం అల్లాహ్ నియమించారని అందుకే తను జన్మించిన రోజున ఆయనను స్మరించుకుంటూ ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా మహమ్మద్ ఎంపికయ్యాడు. ముస్లిములందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి పేర్కొనబడింది.



8 లో



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పూల సుగంధాలతో అలరించిన శ్రీవారి సప్తవర్ణ పుష్పయాగం




**గూడూరు, మేజర్‌న్యూస్** రాత్రి పగలు తేడా లేక..పురుగు.. పుట్ర అన్ని రకాల ఆటు పోటులు... ప్రకృతితో పోటీ పడి ఆరుగాలం కష్టించి పని చేసి.. చేతి కొచ్చిన పంటను అమ్ము కోవాలంటే "యుద్ధం" వచ్చిందం టూ వ్యాపారులు, మిల్లర్లు కుమ్మక్కై దోచుకుంటుంటే... అధికారులు నిర్లక్ష్యం...ఆదుకునే వాళ్లు ఎవరా అంటూ అన్నదాత ధైన్యంగా నేల చూపులు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా తర్వాత "అన్నపూర్ణ"గా పిలచే నెల్లూరు జిల్లాలో రబీ సీజన్‌లో కోతలు ప్రారంభమై ధాన్యం చేతికొస్తుంటే కొనే నాధుడు కానరాక వచ్చిన కాడికి తెగనమ్ముకుంటూ రైతులు దిగాలు పడి పోతున్నారు.

- పడిపోతున్న ధాన్యం ధరలు
- రెండు వారాల్లో రూ4 వేలు కిందకు
- వ్యాపారుల మాయాజాలం
- కొనుగోలు కేంద్రాలెక్కడ!
- అన్ని ధరలు పైపైకి
- పట్టించుకోని అధికారులు

5 లో..

## యుద్ధం సాకు.. అన్నదాతకు వెన్నుపోటు



## భయం వీడితే.. విజయం తథ్యం..

- నేటి నుంచి పది పబ్లిక్ ప్రారంభం
- హాజరుకానున్న 31,334 మంది విద్యార్థులు..
- గత ఏడాదికంటే 4655 మంది అధికం
- 165 పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి
- పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన డీఈఓ
- గంట ముందే పరీక్షా కేంద్రాలకు పిల్లలను తీసుకురావాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే

8 లో..



## నేడు జిల్లా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

- జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

వివరాలు 8లో

# తల్లిదండ్రుల అభిరుచికి అనుగుణంగా "ఏంజెల్స్".. పిటిఎం



**గూడూరు, మేజర్‌న్యూస్** తల్లిదండ్రుల అభిరుచి విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా లిటిల్"ఏంజిల్స్" తయారు చేయడం జరుగుతుందని కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం శారదా నగర్ లో ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ (పిటిఎం) నిర్వహించారు. ముందుగా విద్యార్థుల యొక్క విద్య స్థితిగతులపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి భవిష్యత్తులో విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్, బ్యాట్మెంటన్, మ్యాజిక్ కార్డ్స్, త్రో బాల్ వంటి క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ బుస్సారెడ్డి శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరెంట్ టీచర్ మీటింగ్ వలన విద్యార్థుల యొక్క స్థితిగతులు తెలుసుకోవడంతోపాటు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ముఖ్యపాత్ర పోషించేందుకు ఎంతో సులువుతుందని పేర్కొన్నారు. ఎక్కువ సమయం విద్యార్థులు పాఠశాలలోనే ఉంటారు కాబట్టి వారి యొక్క సత్ప్రవర్తనపై కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన వివరించారు. తమ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు గత 35 సంవత్సరాల నుండి నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆహ్లాదకరంగా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సుధేష్ణ, దయాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నమశ్శివాయ, హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కారు-ద్విచక్రవాహనం ఢీ కొని ఇద్దరికి గాయాలు



**వి.కోట మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా వి.కోట మండల పరిధిలోని విల్లుపురం-మంగళూరు జాతీయ రహదారిలో పాపేపల్లి మిట్ట వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. వికోట నుంచి ఓగు వైపు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ద్విచక్రవాహనంలో పీఎంకే తండా నుంచి వికోటకు తిరుగుప్రయాణంలో వస్తున్న షబ్బీర్ కుమారుడు అంజాద్ (27) , అతీక్ అంజాద్ (25)లను ఢీకొంది. అతివేగంతో లారీని అధిగమించాలని చేసిన ప్రయత్నమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న 108 అంబులెన్స్ సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన కారులో ఓగుకు చెందిన లవకుమార్ , గణేష్ లు ఉన్నారని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామ గ్రామాన విస్తృతంగా అక్షరాంధ్ర



**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అక్షరాస్యత కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు కార్యోన్ముఖం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యత కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయి. అందులో భాగంగా ఉపాధి హామీ పథకంలో లబ్దిదారులు, పొదుపులో సభ్యుల అందరినీ అక్షరాస్యులుగా మార్చాలన్న విదంగా చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఆదివారం అన్ని గ్రామాలలో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయాల పరిధిలో అక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది పర్యవేక్షించారు.

# షేక్ రహంతుల్లా ఉత్తమ సేవలకు పురస్కారం

**చిట్టమూరు మేజర్ న్యూస్** 20 సంవత్సరాలుగా పేద విద్యార్థులు, వృద్ధులకు తనవంతుగా దాతలు ద్వారా ఆర్థిక సహాయం సేకరించి ఉత్తమ సేవలు అందించిన చిట్టమూరు మండలం మల్లాంకు చెందిన షేక్ రహంతుల్లా ఆదివారం ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. కోట మండలం చెందోడుకు చెందిన ఎంవిరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట షాదిమంజిల్ లో నిర్వహించిన సేవా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో షేక్ రహంతుల్లాకు సేవా తత్పరుడు పురస్కారాన్ని అందజేశారు. రహంతుల్లా సేవలను కొనియాడిన పలువురు పూలమాలు, శాలు వాలతో సన్మానించి,సత్కరించి, అభినందించారు. ఇప్పటి వరకు 26 సార్లు రక్తదానం చేసి,ప్రకృతి వైపరీత్యాల కాలంలో దాతలు సహకారంతో పేదవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్న రహంతుల్లా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.ఎంవిరావు ఫౌండేషన్ అధ్యక్షులు లీలా మోహన్ కృష్ణ చేతులు మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకోవడం మరింత బాధ్యత పెంచిందని ఈ సందర్భంగా రహంతుల్లా మేజర్ న్యూస్ కు తెలిపారు.



# అరిగిలవారిపల్లెలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## వైద్య శిబిరానికి సద్వినియోగం చేసుకోండి.. మణి యాదవ్



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్ అన్నాడు. ఆదివారం చంద్రగిరి మండలం, పనపాకం పంచాయితి, అరిగిలవారి పల్లెలో తిరుపతికి చెందిన అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని మణి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మణి యాదవ్ మాట్లాడుతూ తమ స్వగ్రామములో అప్పుడప్పుడు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ చే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ వైద్యశిబిరం లో కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. ఏదైనా కంటిసమస్య ఉంటే ఆపరేషన్ చేయాల్సి వస్తే అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ వారిచే ఉచితం గానే ఆపరేషన్లు నిర్వహిస్తారన్నారు. అలా ఆపరేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నవారు డాక్టర్ల సూచన మేరకు అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ వాహనం గ్రామానికి వచ్చి తీసుకెళ్లి ఆపరేషన్ చేసిన అనంతరం తిరిగి అరిగిలవారిపల్లి గ్రామానికి తీసుకొని వస్తారన్నారు. పరీక్షించుకున్న ప్రతి ఒక్కరూ మీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ వాహనంలో వెళ్లి కంటి సమస్యలు పరిష్కరించుకోవాలని అందరికీ సూచించారు. గ్రామంలో సుమారు100 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 26 మందికి ఆపరేషన్ చేయాల్సి రావచ్చని వారందరినీ తమ ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించిన తర్వాత ఆపరేషన్ చేయాల్సిన వాళ్లకి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత ఆపరేషన్లు చేస్తామని డాక్టర్ జాహ్నవి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పానేటి చెంగల్రాయులు, కసా గోపాల్, వైద్య సిబ్బంది సంధ్య,ప్రసన్న,పవన్ కళ్యాణ్,శివరామకృష్ణ గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటినుండి మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** నేటి నుండి మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో రైతు సేవా కేంద్రం పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి గీతకుమారి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ క్షేత్రస్థాయి అధికారులు పాల్గొంటారు . ప్రభుత్వం నిర్దేశించిన వ్యవసాయ రంగానికి సంబంధించిన ఐదు సూత్రాలు గురించి ,ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఋతుపవనాల ఆరంభంలో సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన పిఎండిఎస్ ఏటీఎం ,అర్ధచంద్రాకార మోడల్ గురించి తెలియజేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు ఫార్మర్ యాప్ కు సంబంధించిన ఉపయోగాలు తెలియజేస్తూ రైతుల మొబైల్ ఫోన్లలో ఫార్మర్ యాప్ ని ఏ విధంగా ఉపయోగించాలి అన్న విషయం కూడా తెలియజేయడం జరుగుతుంది .రైతు విశిష్ట సంఖ్య చేసుకొని రైతులను కూడా ఈ కార్యక్రమం ద్వారా రిజిస్ట్రేషన్లు చేయబడుతాయి. అందరూ రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవలసిందిగా ఆమె తెలిపారు.

# పేద ముస్లీం మహిళలకు రంజాన్ కిట్లు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్‌లో మహమ్మదీయ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్లు పంపిణీ చేవారు. ఆదివారం ఉదయం నెట్వర్క్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా నెట్వర్క్ ద్వారా పేద ముస్లింలకు, విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమంలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా రంజాన్ కిట్లు పంచడం జరిగిందన్నారు. రంజాన్‌లో ఇచ్చే జకాత్ పేదల హక్కు అని ప్రతి ముస్లిం తనకు మిగిలిన సొమ్ములో కానీ తన వద్ద ఉన్న బంగారు వెండి వస్తువుల ధరలో రెండున్నర శాతం పేదలకు పంచాలని ఇస్లాంలో నిర్దేశింపబడి నదని తెలిపారు. తెలుగుదేశం మైనార్టీ నాయకులు రహీం మాట్లాడుతూ పేదలు సంతోషంగా రంజాన్ జరుపుకోవాలని తోఫా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, ఇకనుంచి ఈ తోఫా సాధ్యమైనంత ఎక్కువ మంది పేదలకు నెట్వర్క్ ద్వారా అందించబడుతుందని తెలిపారు. నెట్వర్క్ అధ్యక్షులు రిటైర్డ్ టీచర్ మహబూబ్ బాషా, ప్రతినిధులు ఎంఈఓ రవూఫ్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ షేక్ రఫీ ఇంకా ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అలీ హుస్సేన్, ఓడూరు నాజర్, లలిత మెడికల్స్ యూసుఫ్ హుస్సేన్. గోల్డ్ నాజర్, షేక్ నజీమ్, షఫీ మౌలానా, నెట్వర్క్ సెక్రెటరీ షేక్ షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# నీళ్లు లేవు.. పన్నుల వసూళ్లలో చురుకుదనం..

**ఎంబి రోడ్‌లో మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిపివేత**
**మునిసిపల్ అధికారుల ను ప్రశ్నించిన మహిళలు**

**పుత్తూరు, మేజర్ న్యూస్** పుత్తూరు పట్టణంలోని ఎంబి రోడ్డులో గత మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానిక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి పనులు, వంట పనులు, బట్టలు ఉతకడం, కుటుంబ అవసరాలు అన్ని నీటిపైనే ఆధారపడి ఉండగా, వరుసగా మూడు రోజులుగా చుక్కనీళ్లు రాక ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ విషయమై మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నించగా, మోటారు కాలిపోవడంతో మరమ్మతుల కోసం ఇచ్చినట్లు సమాధానం చెప్పినట్లు మహిళలు తెలిపారు. అయితే, వేసవికాలంలో నీటి అవసరం ఎక్కువగా ఉండే సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటారు బిగించేది ఎప్పుడు, నీళ్లు వదిలేది ఎప్పుడు, ఇంటి పనులు పూర్తిచేసేది ఎప్పుడు?" అంటూ మహిళలు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నప్పటికీ, పన్నుల వసూళ్ల విషయంలో మున్సిపల్ అధికారులు చురుకుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదివారం రోజున కూడా మున్సిపల్ కార్యాలయం తెరిచి ఉంచి పన్నులు వసూలు చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అలాగే ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి -- మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడండి అనే నినాదాలతో ఆటోలో ప్రచారం చేస్తూ వీధుల్లో తిరుగుతున్న దృశ్యాలు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో ఒక మోటారు మరమ్మతుకు మూడు రోజులు పడుతుండటం ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నీటి వంటి ప్రాథమిక అవసరంపై నిర్లక్ష్యం తగదని, వెంటనే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఎంబి రోడ్ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, సకాలంలో తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్య పరిష్కారంలో మరింత ఆలస్యం జరిగితే వార్డు మహిళలు మున్సిపల్ కమిషనర్‌ను నిలదీయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## హక్కులు బాధ్యతలపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ప్రతి వినియోగదారుడుకి హక్కులు బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సురక్షితమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించడమే లక్ష్యమని విశ్వం టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి అన్నారు. వరదరాజ నగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్లో వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సురక్షిత ఉత్పత్తులు--నమ్మకమైన వినియోగదారులుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే వినియోగ విద్యపై అవగాహన కల్పించడం అవసరమని, అందుకే గత 15 సంవత్సరాలుగా విశ్వం విద్యాసంస్థల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి వివరిస్తూ విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు పి.రాజారెడ్డి, మాజీ ప్రిన్సిపల్ డా.స్వరాజ్యలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పది పరీక్షలకు సర్వం సిద్ధం



**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** యర్రావారిపాలెం మండలంలో పది పరీక్షలకు బోడేవాండ్ల పల్లి, నెరబైలు, యర్రావారి పాలెం ఉన్నత పాఠశాలలో సర్వం సిద్ధం అయినట్లు ఎంఈవో వెంకట బాల సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 3 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 401మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.పరీక్షల చీఫ్ ఎగ్జామినర్లుగా గోవిందయ్య, భారతి, లక్ష్మీదేవి, రవి కుమార్ లను విద్యాశాఖ నియమించిందన్నారు. ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలి..



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని వెదురుకుప్పంఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. ఆదివారం అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పచ్చికాపలం, వెదురుకుప్పం, కొమరగుంట, ఇనాం కొత్తూరు పంచాయతీలలో జరుగుతున్న ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్య అంచనా పరీక్షను తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నిరక్షరాస్యతను నిర్మూలించి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే అక్షరాంధ్ర కార్యక్రమ యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెదురుకుప్పం మండలంలో 61కేంద్రాల్లో 2300 మంది ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్య అంచనా పరీక్షను రాయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రిషి, సంక్షేమ విద్య సహాయకులు కార్తీక్, ధనుంజయ రెడ్డి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచి ఆహారపు అలవాట్లతోనే.. ఆరోగ్య వంతమైన జీవనం

**-జర్నలిస్టులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి -అమర హాస్పిటల్ ఎండి గౌరినేని రమాదేవి**





**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చని అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, స్లీపింగ్ మెడిసిన్ వైద్య అన్విపనురాలు డాక్టర్ గౌరినేని రమాదేవి అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం అమర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ..అనుక్షణం వార్తల సేకరణలో బిజీగా ఉంటూ అనేక ఒత్తిళ్లకు గురవుతున్న పాత్రికేయులు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే మొదట ఆహారపు అలవాట్లపై ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు లాంటివి ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఒకప్పటిలో ఆహారం తక్కువై అనారోగ్యానికి లోనయ్యే వారని, కాని ఇప్పుడు అనవసరమైన ఆహారం ఎక్కువ తినడం వల్ల అనారోగ్య పాలవుతున్నారన్నారు.ప్రతి మనిషికి నిద్ర ఎంతో ముఖ్యమని, ప్రతిరోజు 7 నుంచి 8 గంటలు తప్పక నిద్రపోవాలని సూచించారు. డాక్టర్ వెంకట శివకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతి ఒక్కరు తమ దైయనందిన జీవితంలో నడక, యోగ, మెడిటేషన్ లాంటివి తప్పక అలవర్చుకోవాలని, అప్పుడే గుండె ఆరోగ్యంగా ఉంటుందని ఆయన సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షు, కార్యదర్శులు మురళి, బాలచంద్ర మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి అమర యాజమాన్యం ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఇందులో అమర హాస్పిటల్ వైద్యులు జనరల్ మెడిసిన్ డాక్టర్ వరుణ్, ప్రముఖ గైనకాలజిస్ట్ హిందూజ విద్యహే, యూరాలజీ డాక్టర్ మనోజ్, డాక్టర్ మేఘన పాల్గొన్నారు. దాదాపు 150 మంది పాత్రికేయులు, వారి కుటుంబం సభ్యులకు వైద్య సేవలు అందించారు. అదేవిధంగా బిపి, షుగర్,ఎల్ ఎఫ్ టి, ఈసిజి తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమర హాస్పిటల్ లో నూతన నంగా ఏర్పాటు చేసిన రోబోటిక్ ఆర్థో ప్లాస్టి సేవల పోస్టర్ ను ఆవిష్కరించారు. దీని ద్వారా సాధారణ సర్జరీ ధరలకే రోబోటిక్ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు అమర హాస్పిటల్ సిబిఓ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు లావణ్య, జాయింట్ సెక్రటరీలు విజయ్ యాదవ్, జగదీష్, మాధవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జయశంకర్, కో ఆప్షన్ మెంబర్స్ శ్రీనివాసులు, తులసి సీనియర్ పాత్రికేయులు, అమర హాస్పిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ వేణుగోపాల్, కార్పొరేట్ సేల్స్ హెడ్ పవన్ కుమార్,నర్సింగ్ సిబ్బంది, టెక్నిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా 40 అడుగుల శ్రీ ద్రౌపది అమ్మవారి విగ్రహావిష్కరణ, కుంభాభిషేకం

**ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు పూర్ణకుంభ స్వాగతం**



**పుత్తూరు: మేజర్ న్యూస్** పుత్తూరు పట్టణంలో వెలిసిన శ్రీ ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల స్వామివారి ఆలయంలో 40 అడుగుల శ్రీ ద్రౌపది అమ్మవారి విగ్రహ విష్కరణ, కుంభాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విగ్రహ ప్రతిష్ఠాపన, నవగ్రహ కలశ పూజలు, హోమాలు, కుంభాభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు, పట్టణ ప్రజలకు ప్రసాదం పంపిణీ చేశారు. కుంభాభిషేకం అనంతరం ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ ద్రౌపది అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయి ఉత్సాహ వాతావరణం నెలకొంది.

## బైరెడ్డిపల్లి మండలంలో గ్యాస్ కొరత లేదు: తహసీల్దార్



**బైరెడ్డిపల్లి:మేజర్‌న్యూస్** మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని మండల తహసీల్దార్ ప్రసన్నకుమార్ తెలియజేశారు. ఏజెన్సీలలో ఆన్లైన్ చేసుకున్న తర్వాత,స్కూళ్లలో మధ్యాహ్న భోజనానికి,ప్రభుత్వ హాస్టళ్లకు, వైద్య సౌకర్యాలకు, గృహిణులకు గ్యాస్ నిరంతరాయంగా దొరుకుతున్నదని, ఎవరికైనా అందని పక్షంలో తమను సంప్రదించవచ్చునని, అదేవిధంగా గ్యాస్ సిలిండర్లను బ్లాక్ లో ఎవరైనా అమ్మినట్లయితే తమ దృష్టికి తేవాలని,కాంటాక్ట్ నెంబర్ 94910 77078 ను సంప్రదించవలయునని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## పరీక్షా సామాగ్రి పంపిణీ



**కోట,మేజర్ న్యూస్** కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాటశాలల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న బాలికలకు మీజూరు చంద్రప్రకాష్ దాతృత్వంతో పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమంలో భాగంగా ఈ పరీక్షా సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి దార మస్తానయ్య ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం 2026 పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న 76 మంది బాలికలకు ప్యాడ్లుతో పాటు ఇతర పరీక్షా సామాగ్రిని ఎంఈవో చేతులు మీదుగా విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మస్తానయ్య మాట్లాడుతూ చిన్న వయస్సులోనే సేవాగుణాన్ని అలవర్చుకోవడం అభినందనీయమని చెప్పారు. 2016 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని చంద్రప్రకాష్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, సుమలత, పాల మల్లికార్జున రావు, భూపతి సాయి, మీజూరు శ్రీనివాసులు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16వ తేదీన ఉదయం 10:00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది.ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి,చిత్తూరు,నెల్లూరు, కడప, అన్నమయ్య,కర్నూలు, నంద్యాల, అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు.

# నేడు మిలాద్ ఉన్ నబి

(మొదటిపేజీ తరువాయి)

**మిలాద్ ఉన్ నబీ విశిష్టత...** సూఫీ లేదా బరేల్వి ముస్లింలు ఇస్లాం యొక్క చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ఈద్ మిలాద్-ఉన్-నబీ లేదా ఈద్-ఎ-మిలాద్‌గా జరుపుకుంటారు. దీనిని వ్యవహారిక అరబిక్‌లో నబీద్, మౌలిద్ అని కూడా పిలుస్తారు. ఈ పండుగను ఇస్లామిక్ క్యాలెండర్‌లో మూడవ నెల అయిన రబీ అల్-అవ్వల్ సందర్భంగా సూఫీ, బరేల్వి ముస్లింలు జరుపుకుంటారు.

**చరిత్ర, ప్రాముఖ్యత...** ముహమ్మద్ ప్రవక్త 570లో రబీ అల్ అవ్వల్ పన్నెండవ రోజున మక్కాలో జన్మించారని కొందరు ముస్లింలు నమ్ముతారు. “మవ్లీద్” అనే పదానికి అరబిక్ భాషలో జన్మనివ్వడం లేదా బిడ్డను కనడం అని అర్థం అయినప్పటికీ, ఈద్-ఇ-మిలాద్ కూడా ప్రవక్త యొక్క వర్ధంతి అని నమ్ముతారు. ఈజిప్టులో మొదట అధికారిక పండుగగా జరుపు కున్నారు. ఈద్-ఎ-మిలాద్ వేడుకలు 11వ శతాబ్దంలో మరింత ప్రాచుర్యం పొందాయి. ఆ సమయంలో ఈ ప్రాంతంలోని షియా ముస్లింల యొక్క అప్పటి పాలక తెగ మాత్రమే సాధారణ ప్రజలకు బదులుగా పండుగను జరుపుకునేవారు. ఈద్-ఎ-మిలాద్‌ను 12వ శతాబ్దంలో సిరియా, మొరాకో, టర్కీ, స్పెయిన్‌లు జరుపుకోవడం ప్రారంభించాయి. వెంటనే కొన్ని సున్నీ ముస్లిం వర్గాలు కూడా ఈ రోజును జరుపుకోవడం ప్రారంభించాయి.

**ప్రవక్త ఎప్పుడు పుట్టారంటే...** చరిత్రను పరిశీలిస్తే.. మహమ్మద్ ప్రవక్త సౌదీ అరేబియాలోని క్రీ.శ. 570లో పుట్టాడని, క్రీ.శ 632 సంవత్సరంలో తన తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. మిలాద్-ఉన్-నబి పండుగ రోజున ముస్లింలందరూ కచ్చితంగా మసీదులు, ఇతర ప్రాంతాల్లో ప్రార్థనలు చేస్తారు. ఖురాన్ పఠనం, మసీదుల్లో ప్రసంగాలు వంటివి నిర్వహిస్తారు.

**హిందూ-ముస్లింలు ఐక్యమత్యంతో...** ఇస్లాం ఆచారాల ప్రకారం, పుట్టినరోజు, వివాహ దినోత్సవ వేడుకలను నిర్వహించకూడదు. అయితే భారతదేశంలో మాత్రం ప్రవక్త పుట్టినరోజున మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం మసీదు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహిస్తారు. ఈ పండుగ వేళ ఆంధ్రప్రదేశ్‌లోని పలుజిల్లాల్లో ఆధ్యాత్మికసభలు, నాతియా కలామ్(ప్రవక్త కీర్తనలు) నిర్వహిస్తారు. తెల్లవారుజామున నమాజ్ ముగిసిన వెంటనే బార్మీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. కొన్నిజిల్లాల్లో ముస్లింలతో పాటు హిందువులు కూడా ఎంతో పవిత్రంగా బార్మి అన్నదానాలు నిర్వహించడం ఈ పండగ ప్రత్యేకత.

ఈజిప్ట్‌లో ఈ పండగ ప్రారంభమైన దశలో వేడుకల్లో భాగంగా ముస్లింలు ప్రార్థనలు చేసేవారు. తరువాత పాలక వంశం ప్రసంగాలు ఉండేవి. ఖలీఫాలుగా భావించే పాలక వంశానికి చెందిన వారు గౌరవాన్ని అందుకునేవారు. తరువాత అధిక సూఫీ ప్రభావంతో పద్ధతుల్లో సవరణలు చోటు చేసుకున్నాయి. జంతుబలులు, బహిరంగ ప్రసంగాలు, రాత్రిపూట ఊరేగింపులు, బహిరంగ విందులు జరిగేవి. ప్రస్తుతకాలంలో ఈద్-ఎ-మిలాద్ రోజు ముస్లింలు కొత్త బట్టలు ధరించి, ప్రార్థనలు చేసి, శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఒక మసీదు లేదా దర్గా వద్ద కలిసి ఉదయం ప్రార్థనతో వారి రోజును ప్రారంభిస్తారు. తరువాత మసీదుల నుండి ఊరేగింపు నిర్వహిస్తారు. ముహమ్మద్ ప్రవక్త జీవిత కథలు, పవిత్ర ఖురాన్‌లో పేర్కొన్న విధంగా పిల్లలకు బోధించడం, సహపంక్తి భోజనాలు నిర్వహించడం, పేదలకు విరాళాలు అందజేయడం, రాత్రిపూట ప్రార్థనలు చేయడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఇస్లాం మతంలో ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగను మవ్లీద్ అని కూడా పిలుస్తారు, దీనర్థం అరబిక్‌లో పుట్టుక. మవ్లీద్ “వాలాద ” అనే పదం నుంచి ఉద్భవించింది, అంటే పుట్టడం అని అర్థం. అరబిక్‌లో “నబీ” అనేపదానికి “ప్రవక్త”అని అర్థం. మొత్తంగా ఈద్ మిలాద్-ఉన్-నబీ అంటే “ప్రవక్త పుట్టిన పండుగ” అని అర్థం వస్తుంది. ముహమ్మద్ ప్రవక్త దేవుని నుంచి వచ్చిన దూత అని ముస్లింలు నమ్ముతారు. దయ, ధర్మబద్ధమైన జీవితాలను ఎలా జీవించాలో ప్రజలకు చూపించడానికే ముహమ్మద్‌నుఅల్లాహ్ పుట్టించాడన్నారు.

**ప్రవక్త జన్మదినం...** ముస్లిం సోదరులు ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని దైవ ఘట్టంగా జరుపుకుని ఆయన పట్ల ప్రేమను, భక్తిని చాటుకుంటారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో మూడవ నెల అయిన రబీ అల్-అవ్వల్ సందర్భంగా దీనిని సూఫీ, బరేల్వి ముస్లిం ప్రజలు జరుపు కుంటారు. భారతదేశం, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఉపఖండ ప్రాంతంలోని ఇతర ప్రదేశాలలో, రబీ అల్-అవ్వల్ సాధారణంగా అక్టోబర్‌లో ప్రారంభమవుతుంది. నెలవంక దర్శనాన్ని బట్టి వేర్వేరు దేశాల్లో వేడుకకు వేర్వేరు తేదీల్లో ప్రారంభమవుతాయి.

పండుగను సున్నీ ముస్లింలు రబీ అల్-అవ్వల్ 12వ రోజున జరుపుకుంటారు, షియా ముస్లింలు 17వ రోజున సెలెబ్రేట్ చేసుకుంటారు. ఈ సంవత్సరం, ఈద్-ఎ-మిలాద్ సౌదీ అరేబియాలో సెప్టెంబర్ 27న జరుపుకుంటుండగా, భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఉపఖండ ప్రాంతం లోని ఇతర ప్రాంతాలలో సెప్టెంబర్ 28న జరుపుకుంటున్నారు. ఈజిప్ట్ లో కూడా మహమ్మద్ ప్రవక్త రబీ అల్-అవ్వల్ 12వ రోజున జన్మించాడని కొందరు నమ్ముతారు, మరికొందరు అతను మరణించిన రోజు అని విశ్వసిస్తారు. షియా ముస్లిం రాజవంశీకులైన ఫాతిమిడ్స్ 10వ శతాబ్దంలో ప్రవక్త జయంతిని జరుపుకోవడం ప్రారంభించారు. ఈ వేడుక ఈజిప్టులో ప్రారంభమైంది. కాలక్రమేణా ముస్లిం దేశాలలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. ముస్లింలందరూ దీనిని జరుపుకోరు. మిలాద్-ఉన్-నబీ బరేల్వి ముస్లింలకు ముఖ్యమైన సెలవుదినం, అయితే ముస్లింలందరూ దీనిని జరుపుకోరు. సలాఫీలు, వహాబీలు వంటి ముస్లింలు ఈద్-ఎ-మిలాద్ అని కూడా పిలిచే ఈ పండుగను ప్రవక్త ముహమ్మద్ లేదా అతని అనుచరులు చేయని కొత్త పద్ధతి అని నమ్ముతారు. ఈద్ అల్-ఫితర్, ఈదుల్-అదా మాత్రమే సెలబ్రేట్ చేసుకోవాల్సిన పండుగలని వారు భావిస్తారు.

మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్-ఎ-మిలాద్‌ను ముస్లింలు వివిధ రకాలుగా జరుపుకుంటారు. మసీదుల వద్ద పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతారు. దీంతో మసీదు లను రంగుల కాగితాలతో, విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేస్తారు. ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరిస్తారు, ప్రార్థనలు చేస్తారు, శుభాకాంక్షలు తెలుపుకుంటారు. మసీదుల వద్ద గుమిగూడి, ప్రవక్త జీవితం, బోధనల గురించి ఉపన్యాసాలు వింటారు. ఊరేగింపులలో పాల్గొంటారు. కమ్యూనిటీ మీల్స్, పేదలకు విరాళాలు, రాత్రిపూట ప్రార్థనలు కూడా వేడుకలలో భాగంగా ఉన్నాయి.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ధర్మసంరక్షణ కృషి చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు శాస్త్ర జ్ఞానాన్ని సంపాదించి ప్రజలకు అందించి, ధార్మిక విషయాలను అర్థమయ్యే రీతిలో వివరిస్తూ ధర్మ సంరక్షణ కృషి చేయాలని శ్రీశారదా పీఠం జగద్గురు వులు విధు శేఖర భారతి స్వామి పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత వర్సిటీని ఆదివారం సందర్శించి, అనంతరం వర్సిటీ రామారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో జరిగిన వేదసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సంస్కృత అధ్యయన, అధ్యాపనంలో అగ్రగామిగా ఉన్న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఎంతోమంది విశిష్ట శాస్త్రపండితులతో విరసిల్లుతుందని, ఇక్కడ అధ్యయనం చేస్తున్న విద్యార్థులు భాగ్యవంతులు అన్నారు. ప్రత్యేకించి సంస్కృతం అధ్యయనం చేస్తూ జ్ఞానాన్ని, భారతీయ ధర్మ ఔన్నత్యాన్ని ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆధ్యాత్మిక భక్తిని, గురుభక్తిని కలిగి సన్మార్గంలో జీవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ప్రతి వ్యక్తి ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. పండితులకు, అధ్యాపకులకు, విశ్వవిద్యాలయ ఉద్యోగులకు, విద్యార్థులకు ఆయన ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, డాక్టర్ నిరంజన్ మిశ్రా, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలపై చర్యలు చేపడతాం : కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నింద్ర మండల పరిధిలోని నేతమ్స్ షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బకాయిల అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి బకాయిలు చెల్లించడానికి తనవంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని నాగార్జున వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా లోని నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీకు సంబంధించి రైతులు ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిల వసూళ్లపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు, ఉద్యోగులకు రావలసిన బకాయిలను త్వరితగతిన వసూలు చేసి చెల్లించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ, నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్‌కు సంబంధించిన బకాయిల వసూళ్ల కోసం అవసరమైన న్యాయపరమైన చర్యలను హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ద్వారా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు, ఉద్యోగులకు రావలసిన మొత్తాలను త్వరగా చెల్లించేలా చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం, రైతులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు రూ.35.92కోట్లు కాగా, ఫ్యాక్టరీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ.13.00కోట్లు ఉన్నట్లు తెలిపారు. ఈ బకాయిలను వీలైనంత త్వరగా వసూలు చేసి సంబంధిత లబ్ధిదారులకు చెల్లించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో జిల్లాచెక్కెర కర్మాగారం కమిషనర్ జి.ముత్యాలు, రైతుసంఘం నాయకులు ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాసులు, ఉద్యోగసంఘనాయకులు భాస్కర్‌రెడ్డి, సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, రైతులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించండి

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లావిద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం పెనుమూరు మండలంలో పెనుమూరు, ఉగ్రానంపల్లి, పదో తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం పరీక్షలకు హాజరుకానున్న ఇన్విజిలేటర్లతో ఆయన సమీక్ష అయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతో కీలకమైన పరీక్షలు కావడంతో నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించ బడతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాలపై నియంత్రణ వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాల విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థుల హాల్ టికెట్‌తో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించే బాధ్యత కూడా అధికారులు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 భాస్కర్‌నాయుడు, సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యుద్ధం సాకు.. అన్నదాతకు వెన్నుపోటు

(మొదటిపేజీ తరువాయి)

నెల్లూరు జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకారాల్లో వరి సాగు చేస్తుంటారు. సాగు ముందుగా వేసిన ప్రాంతాల్లో ఇప్పటికే కోతలు ప్రారంభం కాగ మిగిలిన ప్రాంతాల్లోనూ ఏప్రిల్ మొదటి వారాంతానికి పూర్తవుతాయి. అయితే ప్రస్తుతం జరగుతున్న వరికోతల సమయంలో ప్రారంభంలో ధర ఆశాజనంగా ఉండగా క్రమేపి ధరను తగ్గిస్తూ వ్యాపారులు మాయా జాలం ప్రదర్శిస్తున్నా అధికారులు "ఏసి" గదుల నుంచి బయట చూడక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు సాగు చేసే సమయంలో కావల్సిన ఎరువుల కోసం ఒక యుద్ధం చేస్తే తీరా పంటలు పండిన తర్వాత నిజమైన యుద్ధం తమ కొంపలు ముంచుతోందిన వాపోతున్నారు. ప్రారంభంలో ధాన్యం ధరలు బాగుండడంతో ఆనందంలో ఉన్న అన్నదాతలు యుద్ధం పేరుతో రోజుకు రూ.500 నుంచి రూ.1000 తగ్గిస్తూ వస్తుంటే ఏమి చేయలేక నిల్వ ఉంచుకోలేక తెగనమ్ముకుంటన్నారు. పది రోజుల క్రితం సన్న రకాలు రూ.23 వేల వరకు ఉంటే దుడ్డు రకాలు 18 నుంచి 19 వేల రూపాయల వరకు పలికాయి. దీంతో అన్నదాతలు కష్టానికి ఫలితం దక్కుతోందన్న ఆనందం ఎన్నో రోజులు నిలవక రోజుకో ధరతో వ్యాపారులు దోచుకుంటున్నారు. అమెరికా-ఇజ్రాయల్ ఇరాన్‌పై అప్రకటిత యుద్ధం అన్నదాతపై పిడుగులా మారిందని పేర్కొంన్నారు. ధాన్యం ఎగుమతులు పడి పోవడంతోనే ఈ పరిస్థితులు తలెత్తినట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. అయితే ఇదంతా మిల్లర్ల మాయాజాలం తప్ప మరేమి కాదని విమర్శలు వస్తున్నాయి. గల్ఫ్ దేశాలకు ఇక్కడ నుంచి ధాన్యం(బియ్యం) ఎగుమతి ఎక్కువగా ఉంటాయన్నది యధార్ధమైనా ఇప్పటికిప్పుడు కొనుగోలు చేసి పంపే పరిస్థి ఉండదని గతంలో కొనుగోలు చేసి నిల్వ ఉన్న వాటిని ఎగుమతి చేస్తుంటారని పేర్కొంటున్నారు. ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న ధాన్యం నిల్వ ఉంచుకుని తదుపరి ఎగుమతి చేయడం జరుగుతుందని పేర్కొంటున్నారు. అయితే ఆసాకుతో మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై అన్నదాతను దోచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. "యుద్ధం" పేరుతో నేడు అన్ని వస్తువుల ధరలు పై..పైకి వెళుతుంటే అన్నదాతలకు మాత్రం పడిపోతున్న ధరలు శరాఘాతం అవుతున్నాయి.



అన్నదాతలు నానా అవస్థలు పడి నాలుగు నెలలు "శ్రమ" యుద్ధం పేరుతో మిల్లర్లు దోచుకుంటున్నారు. ఉక్రైయిన్ "యుద్ధం" పేరుతో రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు ఆపాలంటూ నాడు పన్నుల పిడుగు రొయ్యల సాగుని దెబ్బతీస్తే నేడు అదే అమెరికా-ఇజ్రాయల్ కలసి ప్రపంచానికి ఇరాన్‌తో ముప్పు ఉందంటూ చేస్తున్న అప్రకటిత "యుద్ధం" అన్నదాతను నట్టేట ముంచుతోంది. నాడు పన్నుల పిడుగు నుంచి వాణిజ్యం రాబడిని నిలబెట్టుకునేందుకు పెద్దన్న(ప్రధాని) ప్రత్యామ్నాయ మర్కెట్‌లను అన్వేషించి అమెరికా ఎత్తుకు పై ఎత్తు వేసి ఒకరకంగా రొయ్యల సాగుదారుని కాపాడారని చెప్పవచ్చు. అయితే ప్రస్తుతం అన్నదాతపై ఇరాన్ యుద్ధం నుంచి కాపాడే ప్రయత్నాలు మృగ్యంగా కనిపిస్తున్నాయి. గత రెండు వారాలుపైగా ధాన్యం ధరలు పడిపోతున్నా అధికారులు.. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోక పోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అన్నింటికీ అన్నదాత జపం అధికారులు ప్రభుత్వం ధాన్యం ధరలు నానాటికి తీవ్రంగా పడిపోతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఆద్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వ్యవస్థ.. మార్కెటింగ్ స్థిరీకరణ నిధి అంటూ ఊకదంపుడు ప్రసంగాలు తప్ప ఆచరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యాపారులు మిల్లర్లు అన్నదాతలను నిలువునా మోసం చేస్తున్నా మార్కెటింగ్, విజలెన్స్ , వ్యవసాయ శాఖ, జిల్లా ఉన్నతాధికారులు(కలెక్టర్) నష్ట నివారణ చర్యలు చేపట్టక పోవడం విశేషం. ఇకనైనా ప్రభుత్వం యంత్రాంగం పడి పోతున్న ధరల అదుపుపై దృష్టి పెట్టి నష్ట నివారణ చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం శ్రీవారి విఐపి విరామ సమయంలో ఏపీ మంత్రి బాల వీరాంజనేయస్వామి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధి కారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ అదిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. అన్నప్రసాదాలు చాలా బాగున్నాయి.రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం అందించేలా రాష్ట్ర ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు.



## రాస్ సేవలపై నారా భువనేశ్వరి ప్రశంసనీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలపై ఎన్టీఆర్ ట్రస్టు ఎండి నారా భువనేశ్వరి ప్రశంసించారు. నందమూరి తారక రామారావు స్మృత్యర్థం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ట్రస్ట్ 29వ వ్యవస్థాపక దినోత్సవాన్ని హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాస్ ప్రాజెక్టు డైరెక్టర్ వి నాగరాజును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, సీఈఓ రాజేంద్ర కుమార్ ఘనంగా సత్కరించారు. రాష్ట్రీయ సేవా సమితి రక్తదాన శిబిరాల ఏర్పాటులో ఎన్టీఆర్ ట్రస్ట్‌కి సహాయ సహకారాలు అభినందనీయమని కొనియాడారు. రాస్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను నారా భువనేశ్వరీకి వి నాగరాజు వివరించి రాస్ కార్యక్రమాలను సందర్శించాలని కోరారు. రక్తదాన శిబిరాలను రాస్ సిబ్బంది, లబ్ధిదారుల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ ట్రస్ట్‌కు సహాయ సహకారాలు అందివ్వలని ఆమె కోరారు.



## అసోచాం సెజ్- పారిశ్రామిక మండళ్ల జాతీయ మండలి చైర్మన్‌గా శ్రీసిటీ ఎండీ

**సత్యవేడు మేజర్‌న్యూస్:** 2026-27 సంవత్సరానికి ఏర్పాటైన భారత వాణిజ్య, పరిశ్రమలసంఘం అనుబంధ సెజ్-పారిశ్రామిక మండళ్ల జాతీయ మండలి చైర్మన్‌గా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి నియమితులయ్యారు. సహ-చైర్మన్‌లుగా డా.ఎల్.బి.సింఘాల్ (మాజీ నోయిడా కమిషనర్), హితేందర్ మెహతా (సెంట్రం లీగల్ మేనేజింగ్ పార్టనర్, రాజ్జులపై పుస్తక రచయిత) నియమించబడగా, అసోచామ్ అధ్యక్షుడు నిర్మల్ కె.మిందా ఈ నూతన మండలి ఏర్పాటును ప్రకటించారు. డా. రవిసన్నా రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడులు, ఎగుమతులు, పారిశ్రామిక వృద్ధికి చోదక శక్తులుగా నిలబెట్టే దిశగా, ప్రభుత్వం, పరిశ్రమలతో కలిసి మండలి పనిచేస్తుందని అన్నారు.రాజ్జు పథకం రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ఈ సమయంలో, 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి అనుగుణంగా కొత్త సమన్వయం అవసర మని డా.సింఘాల్ అన్నారు.రాజ్జు 2.0 విధాన రూపకల్పనలో ఈ మండలి కీలకపాత్ర పోషిస్తుందని మెహతా పేర్కొన్నారు. కాగా, పరిశ్రమ సహకారం, విధాన చర్చలు, సంస్కరణలు, భారత తయారీ ఎగుమతుల గ్లోబల్ పోటీ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో వేదికగా ఈ మండలి నిలుస్తుంది. గతంలో డా.రవీంద్ర సన్నారెడ్డి అసోచామ్ జాతీయ మండలి చైర్మన్‌గా నియమితులై, దాదాపు ఒక దశాబ్దం పాటు ఆ పదవిలో కొనసాగారు. 2018లో ఆయన జాతీయ విధాన కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. అదనంగా, 2010లో అసోచామ్ దక్షిణ ప్రాంతీయ మండలి స్థాపక చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, దాదాపు పది సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు.



## సమస్యల వలయంలో శ్యామసుందరపురం @ అగసట్లపురం

**వీధుల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలు**
**పూడిక తీయక పూడిపోతున్న మురుక్కు కాలువలు**
**అయ్యో దోమల బాబోయ్ దోమలు**
**పారిశుధ్ధ్య కార్మికుల కొరత ఇబ్బందులు**

**కోట, మేజర్‌న్యూస్:** కోట గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుల కొరతతో వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది ప్రజల రక్తాన్ని తగేస్తున్నాయి. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా గ్రామ పంచాయతీ పరిధిలోని శ్యామసుందరపురం ప్రజలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా శ్యామసుందరపురం అగసట్లపురంగా మారింది. పారిశుద్ధ కార్మికులు కొరతతో వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దానికి తోడు మురుక్కాలో ఊడిపోయి దుర్గంధంతో పాటు దోమలు వ్యాప్తి చెంది. రాత్రి తేడా లేకుండా ప్రజలపై దోమలు దాడికి ఎగబాకుతున్నాయి. సకాలంలో మృత్కాలంలో పూడిక తీయకపోవడంతో కొన్నిచోట్ల పూర్తిగా పుడిపోయాయి. దీంతో శ్యామసుందపురం అంటేనే దోమలకు నిలయంగా మారిపోయింది. దోమలు బెడదతో ప్రజలకు రాత్రిళ్ళు నిద్ర పట్టక నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా శ్యామసుందరపురంలోని తుఫాన్ సెంట్రల్ వద్ద గతంలో గురు ఎమ్మెల్యే ప్రసాద్ సునీల్ కుమార్ ప్రారంభోత్సవం చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ వాటర్ ప్లాంట్ ద్వారా వచ్చిన డబ్బులు ఏమయ్యాయి. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఎందుకు మూల పడింది అని శ్యామసుందరపురం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శ్యామసుందరపురం సమస్యలపై ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.





## కార్బన్ మొనాక్సైడ్ పీల్చి నలుగురు మృతి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** కార్బన్ మొనాక్సైడ్ పీల్చి నలుగురుమృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని త్యాగరాజు వీధికి చెందిన రామచంద్రప్ప కుమారుడు మురళి శనివారం తన ద్విచక్ర వాహనాన్ని బోర్ కొచ్చిందని మెకానిక్ దగ్గర రిపేర్ చేయించుకుని రాత్రి ఇంటికి తీసుకువచ్చాడు. మెకానిక్ కొంతసేపు స్టార్టింగ్‌లో ఉంచాలని తెలపడంతో ఇంట్లోనే ద్విచక్ర వాహనాన్ని స్టార్టింగ్‌లో పెట్టి తను తన భార్య ఇద్దరు మిద్ది పైన పడుకున్నారని, ఇంట్లో తలుపులు కిటికీలు వేసుకొని నిద్రపోతున్న తన తండ్రి అయిన రామచంద్రప్ప(75) కుమారుడు కార్తీక్(13) తన కవల పిల్లలైనా కుమార్తెలు చందన(7), చరిత(7) ద్విచక్ర వాహనం నుండి వెలువడిన కార్బన్ మొనాక్సైడ్ (పొగ)వాయువు ఇంటిలో వ్యాపించడంతో నిద్రలోనే నలుగురు మృతి చెందారని ఉదయం తను నిద్రలేచి వచ్చి తలుపులు కట్టడంతో తన తండ్రి ఎంతకు తీయకపోవడంతో తలుపులు పగలగొట్టి చూడగా నలుగురు విగత జీవులై ఉన్నారని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులను టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ నాయుడు, మధుసూదన్‌రాయల్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి వారికి రూ.10వేలను అందజేశారు.





## శివయ్య సేవలో ఏపీ మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్‌శాఖ మంత్రి కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బికే.వెంకటేశులు సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటేశులు, ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు రజిని, గోపీనాథ్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.



## వైసీపీ కుటుంబాన్ని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మంచినీళ్ల గుంట ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్న బుగ్గహరిప్రసాద్, బుగ్గ హేమ కుమార్తెలు కేశఖండన కర్ణభూషణ మహోత్సవంలో చిన్నారులను మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీచైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, కంట ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, జిలాని, శంకర్, యోగ, అస్లాం, సుధీర్, సాయి పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ ధనకొండ గంగమ్మ ఉత్సవం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం తుమ్మింద పాలెం గ్రామంలో జరుగుతున్న శ్రీ ధనకొండ గంగమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఆదివారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక కూటమి నాయకులు, ఉత్సవ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే, నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నాయకులు చంద్రప్రకాష్, వెంకటేష్ యాదవ్, మోహన్ రాజ్, నీరజాక్షులు నాయుడు, రఘు, కాశినాధన్, ఉదయ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సరిత చిత్రపటానికి నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి వదిన సరిత చిత్రపటానికి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మోహన మురళి ఘన నివాళులర్పించారు. సరిత మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు కార్యనిర్వ కార్యదర్శి చెంగల్రాయిరెడ్డి, కార్యనిర్వ కార్యదర్శి విక్రమ్ రెడ్డి, నాయకులు రాజారెడ్డి, అబ్బులు రెడ్డి, వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.



## వెంకటసుబ్బారెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. శ్రీకాళహస్తి మాజీఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదివారం వారి కర్మక్రియలల్లో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, శివరెడ్డి, శంకరయ్య, చంద్ర రెడ్డి, సుమన్, మాధవ, మధు రెడ్డి, శ్రవణ్ రెడ్డి, హరి రెడ్డి పాల్గొన్నారు.



## నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యం : మున్సిపల్ కమిషనర్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సమాజంలో నిరక్షరాస్యతను తరిమికొట్టి, ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వలక్ష్యమని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పేర్కొన్నారు. ఆదివారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని గరిడీవీధిలో అక్షరఆంధ్ర అభ్యాసకులకు నిర్వహించిన తుదిపరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించారు. సచివాలయ పరిధిలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన, పరీక్షా విధానాన్ని, అభ్యాసకుల హాజరును అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 100శాతం హాజరు నమోదు కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా 2029నాటికి వయోజనులందరినీ అక్షరాస్యులుగా మార్చడమే ప్రధాన ఉద్దేశమన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సచివాలయాల ద్వారా మొత్తం 2,040 మంది అభ్యాసకులకు 100 గంటల పాటు ప్రత్యేక శిక్షణ పూర్తి చేసి, తుది పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం సురేంద్ర, సీఓ చెంచులత, వెల్ఫేర్‌సెక్రటరీలు సుబ్బుల్లయ్య, కిషోర్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాపై విమర్శలు : ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనను చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మా కుటుంబంపై పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విలేకర్ల సమావేశంలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రజలసొమ్మును కోట్ల రూపాయల దోచుకున్నారు. కాని కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపినాయకులు మాపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమని ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకు ఇసుక తవ్వకాలు జరుగు తున్నాయని అక్రమాలకు ఎక్కడ అవకాశం లేకుండా అధికారుల పర్వేక్షణలో చేస్తున్నాంన్నారు. అది చూసిన వైసిపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆరోపణలు చేయడం సరికాదని ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. అధికారం కోసం ఒక్క చాన్స్ మాకు ఇవ్వండి అంటే ప్రజలు నమ్మి అధికారం ఇస్తే ప్రజల సొమ్మును దోచేశారన్నారు. నమ్మించి మోసం చేయడం మీ నైజం అయితే నమ్మిన ప్రజలకు న్యాయం చేయడమే మానాయకుడు లక్ష్యం. మీ ప్రభుత్వంలో ఇసుక వేల రూపాయలకు అమ్మిన ఘనత మీదే అన్నారు.



ఇసుకను పొరుగు రాష్ట్రాలకు అమ్ముకున్నారు. కూటమి పాలనలో ప్రజలకు ఇసుక సక్రమంగా అందిస్తే నేరమా ‘ మీది నేర చరిత్ర కలిగిన పార్టీ ‘ మీరు మా పార్టీ మీద నిందలు వేయడం సిగ్గు చేటుగా ఉంది. ప్రజల మీకు 11 సీట్లు ఇచ్చారు. రాబోవు రోజుల్లో సింగిల్ డిజిట్ వస్తుంది. అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయుకులు, సుదాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, రఫీ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ క్యాంపస్ డ్రైవ్‌కు విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన మేధా



సర్వో డ్రైవ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూల్డ్ క్యాంపస్ డ్రైవ్ చేపట్టారు. చిత్తూరు, నెల్లూరు ఉమ్మడి జిల్లాలలోని 22 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన ఈఈఈ, ఈసీఈ, మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న డిప్లొమో విద్యార్థులు 300మంది క్యాంపస్ డ్రైవ్లో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ రైల్వే ఎలక్ట్రానిక్స్ రంగంలో అగ్రగామి సంస్థ మేధా సర్వే కళాశాలలో క్యాంపస్‌డ్రైవ్ చేపట్టి విద్యార్థులకు ఉద్యోగవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా తొలిత విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షించడానికి కఠినమైన రాత పరీక్ష నిర్వహించారని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులు రెండో దశ పర్సనల్ ఇంటర్వ్యూకు సెలక్ట్ అయ్యారని, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను వచ్చే వారం అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాయలసీమ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉపాధి అవకాశాలను కల్పించడం లోనూ, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య వారధిగా నిలవడంలోనూ ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ తన వంతు కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి జీఎస్ రాధ, ఫార్మసీ హెడ్ హరీష్ బాబు, అధ్యాపకులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఒంటిపూట బడి

### విద్యార్థులను వేదిస్తే కఠిన చర్యలు తప్పవు : డీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉష్ణోగ్రత తీవ్రత దృష్ట్యా సోమవారం నుంచి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెట్, ప్రైవేటు పాఠశాలలు ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30వరకు ఒంటిపూట మాత్రమే తరగతులు నిర్వహించాలని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రటకలో తెలిపారు. అలాగే పదవతరగతి పరీక్షలు జరుగుతున్న పాఠశాలల్లో మధ్యాహ్నం 1గంట నుంచి 5గంటల వరకు తరగతులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఒంటిపూట బడులు వచ్చేనెల 24వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా రెండు సెషన్లలో తరగతులు నిర్వహించి విద్యార్థులను వేదిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం విజయవంతం

### 15 మందికి ఐవిఎఫ్ చికిత్స కోసం ఎంపిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని బిఆర్‌డి మల్టీ స్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత సంతాన సాపల్యత వైద్య శిబిరంకు విశేష స్పందన వచ్చిందని బిఆర్ డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా.బి.ఆర్ సురేష్ బాబు తెలిపారు. ఈ శిబిరంలో నోవా పెర్టిలిటి సెంటర్ డా. లావణ్య, బి.ఆర్.డి ఆసుపత్రి సీనియర్ గైనకాలజిస్ట్ డా. హరిత మండవ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరానికి 74 మందికి పైగా వచ్చారని, 15 మందికి ఐవిఎఫ్ చికిత్స కోసం ఎంపిక చేశామని తెలిపారు.

**ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోండి...** పిల్లలు పుట్టకపోవడం (ఇన్ ఫర్టిలిటీ) అనేది చేయదగిన మరొక వైద్య స్థితి అని తెలిపారు. గర్భం దాల్చడానికి సంవత్సర కాలంగా ప్రయత్నిస్తూ ఉండడం, అనేకసార్లు గర్భస్రావాలు కావడం, అనేక ఐయుఐ లేదా ఐవిఎఫ్ వైఫల్యాలు కలగడం, రిపోర్టులు మామూలుగా ఉన్నప్పటికీ గర్భం దాల్చలేక పోవడం, పిసిఓఎస్ సమస్యలు, పాలో పియన్ ట్యూబ్ పోవడం, ఎండ్రోమెట్రియోసిస్ లేదా గర్భాశయంలో ఫైబ్రాయుళ్లు ఉండదన్న అభిప్రాయాలు వాటికి నిపుణులైన వైద్యులచే చికిత్స నిర్వహించబడినది తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సంతానము లేని దంపతులు సద్వినియోగం చేసుకొని సంతానము కలిగించుకొని చక్కటి జీవితాన్ని పొందాలని బిఆర్‌డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా.బి.ఆర్ సురేష్ బాబు, నోవా పెర్టిలిటిసెంటర్ డా.లావణ్య, బిఆర్‌డి ఆసుపత్రి సీనియర్ గైనకాలజిస్ట్ డా.హరిత మండవ లు తెలిపారు.





## బొజ్జల సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సింగంశెట్టి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి నూతన గృహప్రవేశం



చేసిన సందర్భంగా ఆయనను ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బరామయ్య కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన నేత తిరుత్తణి వేణుగోపాల్, టిడిపి నాయకులు ముని సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్‌లు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి



**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమగనపల్లి పంచాయతీ కృష్ణదేవరాయల విగ్రహం వద్ద బైపాస్ రోడ్‌లో ఆదివారం ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందారు స్థానికులు అతను పత్రపల్లికి చెందిన సుబ్బన్నగా గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలి

### (ఆర్‌టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్నావుల సురేంద్ర పిలుపు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** వార్షిక పరీక్షలకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులు



తమపై తాము నమ్మకం ఉంచుకుని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని (ఆర్‌టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్నావుల సురేంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జన్నావుల సురేంద్ర మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదో తరగతి అనేది అత్యంత కీలకమైన మలుపు అని, దీన్ని ఎంతో బాధ్యతగా ఎదుర్కోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అధికారులు నిర్ణయించిన సమయం కంటే కనీసం 30 నుండి 45 నిమిషాల ముందుగానే చేరుకోవడం చాలా అవసరం అని తెలిపారు. చివరి నిమిషంలో హడావిడి పడటం వల్ల మానసిక ఆందోళన పెరిగి తెలిసిన సమాధానాలు కూడా మర్చిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, అందుకే ప్రశాంతమైన మనసుతో పరీక్షా హాలులోకి వెళ్లాలని సూచించారు. పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని, అవి విద్యా ర్థుల ప్రతిభను నిరూపించుకునే సువర్ణావకాశమన్నారు. మీరు సాధించే ప్రతి మార్కు మీ తల్లిదండ్రుల కష్టానికి, మీ గురువుల శ్రమకు దక్కే గౌరవం. పరీక్షల సమయంలో చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని జన్నావుల సురేంద్ర గుర్తుచేశారు. విద్యార్థులు సమయానికి పోషకాహారం తీసుకోవాలని, తగినంత నీరు తాగుతూ, కంటినిండా నిద్రపోవాలని సూచించారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్నందున ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. చివరగా రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బైక్ ఢీకొని మహిళ మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని మన్నారు



పోలూరులో ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అదే గ్రామం దళిత వాడుకు చెందిన పోలూరు కాటమ్మ (65) రోడ్డు దాటే సమయంలో శ్రీకాళహస్తీ నుంచి సూళ్లూరుపేటకు వెళ్తున్న బైక్ ఆమెను ఢీ కొట్టింది. ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. బైకిస్టుల కూడా అదే గ్రామానికి చెందిన సాయి, గంగాధర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని స్థానికులు సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరి అతివేగమే ప్రమాదానికి కారణం అని స్థానికులు తెలిపారు.

## దివ్యాంగులు, వృద్ధులు సహాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ



కాన్పూర్‌కు చెందిన ఎఎల్ఐఎంసీఓ సంస్థ దివ్యాంగులు, వృద్ధులకు అందించే సహాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ గిడ్డయ్య కోరారు. ఆదివారం చిన్న గొట్టిగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సహాయ పరికరాల గుర్తింపు శిబిరం నిర్వహించారు. మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాలకు చెందిన లబ్ధిదారులను పరీక్షించి వారికి అవసరమైన చేతికర్రలు, వాకర్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్లు తదితర పరికరాల కోసం ఎంపిక చేశారు. శిబిరానికి 75 మంది దివ్యాంగులు, 76 మంది వృద్ధులు హాజరుకాగా మొత్తం 151 మంది లబ్ధిదారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎల్ఐఎంసీఓ సిబ్బంది, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు, యర్రావారిపాలెం ఎంపీడీవో దివాకర్, తెలుగుదేశం మండల క్లస్టర్ ఇంచార్జ్ శివ కుమార్, ముత్తం ప్రభాకర్, స్వర్ణగ్రామం, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సద్భావన సదస్సు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ స్వయంసేవక సంఘం శత వసంతాలు సందర్భంగా ఆదివార శ్రీకాళహస్తి మహేష్ కళ్యాణ సదన్‌లో హిందూ సమాజం కులపెద్దల సమావేశాన్ని శ్రీకాళహస్తి ఖండ కార్యవాహ పి.వెంకట సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దువ్వూరు యుగంధర్ ప్రాంత కార్యకారిణి, ఆంధ్రప్రదేశ్ ప్రసంగిస్తూ ఒకనాడు యావత్ ప్రపంచానికి విశ్వ గురువుగా మార్గ నిర్దేశం చేసిన హిందూ సమాజం ఆధ్యాత్మిక, విద్య,సాంస్కృతిక, సేవ, సామాజిక, ధార్మిక రంగాలకు ప్రాతినిధ్యం వహించి అత్యద్భుతమైన కుటుంబ వ్యవస్థతో పెద్దలయెడ ప్రేమ, భావనతో, గురువుల పట్ల భక్తి గౌరవాలతో దైనందిన సామాజిక వ్యవహారాలలో ఆత్మీయతతో కూడిన బంధు భావన విలసిల్లుతుండేదన్నారు. ఈ కాలక్రమంలో విదేశీ దురాక్రమణ కారణంగా దురాక్రమణదారులు బలవంతంగా జరిపిన మతమార్పిడులు కారణంగా మన సమాజంలో అనేక అవలక్షణాలు చోటుచేసుకుని హిందూ సమాజం బలహీనమైనదని, అదే సమయంలో విదేశీ మతాలు మనజీవన విధానంలోకి చొరబడి మనలను బలహీనపరిచాయన్నారు. ఒకప్పటి హిందూ ధర్మం, సమాజం ఏ విధంగా బలంగా ఉండేవో అలాంటి బలమైన హిందూ సమాజాన్ని పునరుద్ధరించడం కోసం గత వైభవాన్ని తిరిగి స్థాపించుకోవడం ప్రతి హిందువు యొక్క కర్తవ్యమని ఈ సత్తా మన హిందూ సమాజంలోని కుల పెద్దలకు, ఆధ్యాత్మిక వేత్తలకు, ధార్మిక వాదులకు మాత్రమే ఉన్నది కావున హిందూ సమాజంలోని కుల పెద్దలందరూ తమ తమ సామాజిక వర్గాలలో హిందూ ధర్మము యొక్క గొప్పతనం, హిందూ చైతన్యము మరియు విధర్మీయులు హిందూ సమాజంపై చేస్తున్న కుట్రలు బలవంతపు మతమార్పిడులు కుతంత్రాలపై సమావేశాలు నిర్వహించి హిందూ సమాజాన్ని చైతన్యపరిచి సంఘటితం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాజంలో వివిధ సంఘాల కుల పెద్దలు, సామాజిక వేత్తలు, వివిధ క్షేత్రాలు కార్యకర్తలు పాల్గొని ఈ సమావేశాన్ని దిగ్విజయం చేశారు.

## నిందితులను అరెస్ట్ చేయరా..?

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఫిబ్రవరి మూడో తేదీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో ఎ2, ఎ3 నిందితులను అరెస్ట్ చేయకపోవడం దారుణమని విద్యార్థిసంఘాలు ఆవేదన వ్యక్తంచేశాయి. ఈ మేరకు కరకంబాడి లోని ఎస్వీసీఈ కళాశాలలో విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మట్లాడుతూ ఇటీవల మోహన్‌బాబు విద్యాసంస్థల్లో జరిగిన అక్రమాలపై ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసి దాడి చేసిన ఘటనపై మోహన్ బాబు, మంచు విష్ణుపై కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చారన్నారు.



కేసు నమోదైనప్పటికీ ఇప్పటి వరకు పోలీసులు వారిని అరెస్ట్ చేయక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని,విద్యార్థి నాయకులను కాపాడటంలో పోలీస్‌అధికారులు చూపిన చొరవను తాము అభినందిస్తున్నామని అయితే నిందుతులను అరెస్ట్ చేయడంలో అలసత్వం వహించడం బాధాకరమన్నారు. తక్షణం నిందుతులను అరెస్ట్ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి లోకేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి జెన్నే మల్లికార్జున, ఎన్ఎల్ఎస్ఎ జాతీయ అధ్యక్షులు సుందర్ రాజు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ నీ ఆటలు ఇక సాగవు ఖబడ్దార్..?

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సత్యనారాయణ రెడ్డి నీ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు. నియోజక వర్గంలో నీ ఆటలు, సాగవు



ఖబడ్దార్.. నీ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదు నువ్వు మమ్ములను పీకేది లేదని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ నాయుడు వివేకర్ల సమావేశంలో తీవ్రవిమర్శలు చేశారు. నువ్వు అధికారాన్ని అడ్డంపెట్టుకొని అడ్డ దిడ్డంగా దోచుకున్నావా లేదా నీ ఇంటిపై ఉన్న దేవుడిపై ప్రయాణం చేయ్' నువ్వు ఒక గిరిజన కులానికి చెందిన వారి 2 ఎకరాల భూమిని , కట్టలను నాశనం చేసింది నువ్వు కాదా. ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమాలకు పాల్పడి ఇప్పుడు నెలవల కుటుంబం పై తప్పుడు సంకేతాలు ఇస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇసుకను ప్రభుత్వం పేద , మధ్య, తరగతులకు అనుకూలంగా ఉచిత ఇసుక ఇస్తుంటే చూసి ఓర్వ లేక మా ఎమ్మెల్యే, వారి కుటుంబంపై విమర్శలు చేస్తారా, మీకు సిగ్గుండాలి, మీ పరిపాలనలో అభివృద్ధికి తూట్లు పొడిచి ' కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధికి పెద్ద పీట వేస్తుంటే అది చూసి సహించ లేక మాజీ ఎమ్మెల్యే ని వెనక వేసుకుని రీచ్‌లో దౌర్జన్యం చేసి కాంట్రాక్టర్లను బెదిరిస్తే భయపడతారనుకుంటే పొరపాటే. మేము తలుచు కుంటే నిన్ను తిరగ నివ్వం. గుర్తు పెట్టుకో అని హెచ్చరించారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి : జర్నలిస్టులకు పిలుపు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ఈ నెల 22వ తేదీ నిర్వహించే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా



ప్రథమ మహాసభలను జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వలిగలం గోపి పిలుపునిచ్చారు. తిరుపతి వేమనవిజ్ఞాన కేంద్రంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సమావేశం వలిగలం గోపి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలని కూటమి ప్రభుత్వానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో విన్నవించారు. ఇటీవల నిర్వహించిన చలో విజయవాడ కార్యక్రమంలో ద్వారా ప్రభుత్వానికి తమ సమస్యలను భారీ ఎత్తున తెలియజేశామన్నారు. దీనిపై స్పందించిన కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు భీమాను 20లక్షలకు పెంపుదల చేస్తామని చెప్పిందని, రిటైర్డ్ జర్నలిస్టులకు వారి వారి సొంత జిల్లాలలో ఆర్టీసీ ఉచిత ప్రయాణం అనుమతికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. త్వరలో జర్నలిస్టుల ఇళ్ల సమస్యలపై కూడా ప్రభుత్వ స్పష్టతనిస్తోందని తెలిపారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



చేస్తూనే ఉంటుందని వెల్లడించారు. ఈనెల 22వ తేదీన తిరుపతి కేంద్రంగా జరగనున్న ఏపీడబ్ల్యు జేఎఫ్ జిల్లా ప్రథమ మహాసభలను జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

### నూతన కమిటీ ఎన్నిక

తిరుపతి నియోజకవర్గ నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఫెడరేషన్ తిరుపతి నియోజకవర్గ అధ్యక్షులుగా ఆవుల సుబ్రమణ్యం (తిరుమల బాల), ప్రధాన కార్యదర్శిగా సి.కుమార్, కోశాధికారిగా మణితో పాటు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు చెంగల్రాయలు (గాంధీ), మోహన్‌రావు, అవనిగడ్డ వనిజ, పి.సురేంద్రబాబు, పి.కృష్ణమూర్తి, శ్రీను, సురేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో.. చినబాబు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు ఆరోగ్య సేవలో అందరికీ అందుబాటులో ఉంటారనడంలో అతిశయోక్తి లేదు. 2017లో తిరుపతి రుయా వైద్యశాల చైర్మన్ గాను , రామచంద్రాపురం మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించి రోగులకు మెరుగైన సేవలు అందించడంలో ముందడుగు వేసిన చినబాబుకు అరుదైన ఆహ్వానం లభించింది. ఆయన వైద్య సేవలో ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటారని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. సమాజమే దేవాలయంగా ప్రజలే దేవుళ్ళుగా పేదల సేవే పరమావధిగా భావించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ పేరుతో నిర్వహిస్తున్న సామాజిక సేవా వ్యవస్థలో రాష్ట్ర సూక్ష్మ చిన్న,మధ్యతరహా పరిశ్రమల డైరెక్టర్ మురళీమోహన్ (చినబాబు) తనదైన పాత్ర పోషించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి ఫిబ్రవరి 15వ తేదీతో 29 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 30వ వార్షికోత్సవ వేడుకలను మార్చి 14వతేది శనివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో నిర్వహించారు. వివిధ రంగాలలో ఎన్టీఆర్ ట్రస్టుకు సేవలందిస్తున్న విద్యా, వైద్య,రక్తదాన శిబిరాలు, విపత్తుల సాయం వంటి కార్యక్రమాల లో సేవలందించిన ముఖ్యులను ట్రస్ట్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలంలోని చిన్న గ్రామమైన కమ్మపల్లి నుంచి సమాజ సేవ తత్వడైన నల్లపునేని మురళీమోహన్ అనే చినబాబుకు ఆహ్వానం అందింది. ఎన్టీఆర్ మెమోరియల్ టెస్ట్ ఆహ్వానం మేరకు చినబాబు హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమార్తె, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేతుల మీదుగా అరుదైన అవార్డును చినబాబు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు యువతకు చైతన్య మూర్తి అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యం నింపి పలువురిని ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా చేసిన ఘనకీర్తి ఆయన సొంతమని చెప్పారు. యువత మహిళ బడుగు బలహీన వర్గాల వారికి తనదైన శైలిలో ప్రత్యేక సేవలు అందించి ప్రపంచ నలుమూలల పేరు ప్రతిష్టలు గాంచిన ఎన్టీఆర్ స్ఫూర్తికి నారా భువనేశ్వరి ప్రాణం పోసే విధంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యా, వైద్య, ఆరోగ్య, ప్రకృతి వైపరీత్యాలలో సేవలు అందించడం బ్లడ్ బ్యాంక్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి పలు సేవా కార్యక్రమాలను శ్రీకారం చుట్టిందన్నారు. వ్యాధిగ్రస్తులైన చిన్నారులకు నిరంతరం సేవలందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అత్యంత సమర్ధమైన సేవలను ఇచ్చే సంస్థగా పేరు పొందడం గర్వకారణం అన్నారు. ఇలాంటి సేవా సంస్థలో తన వంతు సేవ అందించడం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలకు ప్రేరేపితుడైన చినబాబు తిరుపతి ప్రాంతంలో పలు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. అనారోగ్యానికి గురైన ఏ ప్రాంత వాసైనా సరే చినబాబు దగ్గరకు వెళితే ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఏ వైద్యశాలలో ఎలాంటి పరీక్షలు అందిస్తున్నారో గమనించి బాధితుడికి అవసరమైన వైద్యశాలలో చేర్పించి వైధ్యులతో సంప్రదించి చికిత్స అందించడంలో తనదైన పాత్ర పోషించారు. నిరంతరం రాత్రి పగలు తేడా లేకుండా ఫోన్ చేసినా,తలుపు తట్టిన పరుగులు తీసి వైద్యశాలలో బాధితులకు న్యాయం చేసి వారి ఆరోగ్యాన్ని కుదుట పడే వరకు కృషి చేస్తున్న చీనబాబు ను చంద్రగిరి, నగరి, తిరుపతి నియోజకవర్గం ప్రజలు చిరస్మరణీయుడుగా గుర్తుంచుకోగలుగుతున్నారు. అలాంటి చినబాబుకు నేడు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సన్మానం జరగడం ప్రజలకు ఆనందదాయకంగా ఉండడమే కాక అందరూ గర్విస్తున్నారు. పలువురు ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిఈఓ రాజేంద్ర కుమార్, చీఫ్ ఆపరేషన్ అధికారి అడుసుపల్లి గోపి, తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ రవికుమార్, దినేష్,నూతలపాటి చంద్రబాబు,జయప్రకాష్, భాను, మురళి తదితరులు పాల్గొన్నారు.




## అంధకారంలో మయూరినగర్ జర్నలిస్ట్ కాలనీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మయూర్ నగర్ జర్నలిస్ట్ కాలనీ అంధకారంలో ఉంది, గత రెండు నెలలుగా మున్సిపల్ విద్యుత్ అధికారులకు వీధి దీపాలు వెలగట్లేదని చెబుతున్న పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ జర్నలిస్ట్ కాలనీ చుట్టుపక్కల ముళ్ళ చెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఎండాకాలం కావడంతో విష సర్పాలు ఆ కాలనీ చుట్టుపక్కల తిరుగుతూ ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని జర్నలిస్ట్ కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ ఆ రోడ్డున నడవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి జర్నలిస్టు కాలనీలో వీధి ద్వీపాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంటి పన్నులు కోసం, కొళాయి పన్నుల కోసం ఎగబడుతున్న మున్సిపల్ అధికారులు ప్రజల సమస్యలు కూడా పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు.

## కిలివేటి పై 786 రఫీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అంతా ' తూచ్..

**సూళ్లూరుపేట : మేజర్, న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట 'నియేజిక వర్గంలో ని పెల్ల కూరు సమీంలో ఉన్న ఇసుక రీచ్ లో కూటమి ప్రభుత్వంపై అటు నెలవల కుటుంబం పై విమర్శలు చేశారని ఆదివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 786 రఫి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి జరగ లేదని అక్రమాలు , దోపిడీలు బాగా జరిగాయని వీటికి అప్పటి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు దోచుకున్న దాంట్లో వాటాలు మాత్రం దక్కాయని దీంతో రిచ్ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్న ఘనత దక్కిందని విమర్శించారు. మా పాలనలో సక్రమంగా ఇసుకను ప్రజలకు అంద జేస్తుంటే అది చూసి ఓర్వ లేక తమ ఉనికిని కాపాడు కునేందుకు పిచ్చోడిని వెంట పెట్టుకుని తిరుగు తున్నాడని అన్నారు. ఇకపోతే నియోజక వర్గంలో నాయుడు పేట, సూళ్లూరుపేట అభివృద్ధికి 5 కోట్లు నిధులు తెచ్చిన ఘనత మా ఎమ్మెల్యే విజయ శ్రీదే, మీ బి లాగ అసెంబ్లీలో లా ష్ట కుర్చిలో నిద్ర పోవడం లేదని ప్రజల కోసం అసెంబ్లీలో మాట్లాడుతున్న ఘనత మా ఎమ్మెల్యే విజయశ్రీ' నీ చరిత్ర చెప్పాలంటే చాలా ఉంది సంజీవయ్య అంటూ ఈ అవకాశం కల్పించిన సంజీవయ్య, ధన్యవాదాలు తెలిపారు. దీంతో ఒక్క సారిగా సమావేశంలో ఉన్న నాయకులు ఒక్క సారిగా ఉలిక్కపడ్డారు. టంగ్ స్లిప్ కావడంతో మాజీకి, ప్రజెంట్ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. కిలివేటిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన 786, ఇంకా ఆఖరిలో పప్పులో కాలేసినట్టే అయింది.



## మే 5 6 తేదీల్లో నాయుడుపేట పోలేరమ్మ జాతర

**నాయుడు పేట,మేజర్ న్యూస్**

నాయుడుపేట గ్రామదేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మే ఐదు ఆరు తేదీల్లో జరగనుందని ఈవో నవీన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం విన్నమాల పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసుల్ రెడ్డికి ఆలయ వ్యవ స్థాపక వారసులు నల్లబోతుల రామారావు ఆలయ చైర్మన్ నాన్నబాల సుబ్బారావు ఆధ్వర్యంలో నాయుడుపేట పెద్దలు తాం బూలం ఇచ్చారు. ముందుగా దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ స్తులు విన్నమాల గ్రామంలోని పెద్ద కాపు ఇంటికి చేరుకున్నారు. జాతరలో ఎటు వంటి అవాంతరాలు లేకుండా జాతర జరిపించవలసిందిగా అరకు శ్రీనివాసులు రెడ్డి గ్రామ పెద్దలు కోరారు. అనంతరం తాంబూలం ఇచ్చి స్వాగతం పలికారు. ఈనెల 17వ తేదీన మొదటి చాటింపు ప్రక్రియతో జాతర ప్రారంభమవుతుందని వారు తెలిపారు. మూడుసార్లు చాటింపు ప్రక్రియ పూర్తిచేసుకుని మే 5వ తేదీ రాత్రి గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారి నిలుపు మే ఆరో తారీఖున జాతర జరుగుతుందని వారు తెలిపారు. మే మూడవ తేదీన ఉదయం నుంచి పట్టణంలో ఘట్టం ప్రక్రియ ప్రారంభమవుతుందని వారు తెలిపారు. పట్టణ ప్రజలు జాతరలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల కుబేర్మని శేషగిరి ,గుంటూరు లక్ష్మయ్య, చిరంజీవి ఆచారి నల్లపోతుల అంజయ్య, చేపల వెంకటేశ్వర్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## చదవాలమ్మ ఆలయ అభివృద్ధికి శంకర్ రెడ్డి విరాళం

**సత్యవేడు మేజర్ న్యూస్:**

తిరుపతి జిల్లా సత్యవేడు లో గ్రామ దేవతగా భక్తుల పూజ లు అందుకుంటున్న సదవా లమ్మ ఆలయ అభివృద్ధి కోసం నియోజకవర్గ టిడిపి కోఆర్డి నేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఐదు లక్షల రూపాయలను విరాళంగా అందించారు. టిడిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు అడ్వకేట్ గోపీనాథ్,రాజేష్,అర్చకులు రాజేంద్రన్ తదితరులు శనివారం తిరుపతిలోని కూరపాటి శంకర్ రెడ్డి స్వగృహంలో ఆయన్ను కలిశారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి శంకర్ రెడ్డి దంపతులకు సదవాలమ్మ అమ్మవారి చీరను బహుకరించి సాలువ కప్పి సత్కరించారు. ఈ క్రమంలో చదవాలమ్మ ఆలయ అభివృద్ధి కోసం 5 లక్షల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు శంకర్ రెడ్డి అందించారు. ఇటీవల కూరపాటి శంకర్ రెడ్డి చదవాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే తాజాగా సదవాలమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం అందించి దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివయ్య, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కృష్ణయ్య యాదవ్,జడేరి బాబు,కోనయ్య తదితరులు ఉన్నారు.



# వైభవంగా శ్రీపరాభవనామ ఉగాది సంబరాలు

**తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ఉగాది పండుగ ప్రతీక : విసి నిత్యానందరావు**

**సమాజ సేవలో అనేకమందికి ఆయన స్ఫూర్తి**

**డీఈఓ కేవీఎన్ కుమార్**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉగాది పండుగ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిగా నిలుస్తుందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకుల పతి నిత్యానందరావు అన్నారు. విశ్వశ్రీ సాహితీ సమాఖ్య, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కచ్చపి ఆడిటోరియంలో శ్రీపరాభవనామ ఉగాది సంబరా లు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మన సంప్రదాయాలను భావితరా లకు చేరువు చేయడంలో సాహిత్య సంస్థలు పోషిస్తున్న పాత్ర అభినందినీయమని పేర్కొన్నారు. అలాగే "వసంత వీచిక" అనే కథల సంకలనాన్ని పుస్తక రూపంలో తీసుకు వచ్చిన విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు గార్లపాటి దామోదర నాయుడు, రీచ్‌గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకు లు డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల కృషిని ప్రత్యేకంగా కొని యాడారు. డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల 75వ పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రత్యేక సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఈఓ కెవిఎన్ కుమార్ మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తమ జీవితాన్ని తమ కోసం జీవిస్తారు. మరికొందరు తమ జీవితాన్ని సమాజం కోసం అంకితం చేస్తారు. ఆ రెండో వర్గానికి అద్భుతమైన ఉదాహరణ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల అన్నారు. గత దశాబ్దకాలంగా ఆయన సమాజ సేవలో ఆయన చేస్తున్న చేస్తున్న కృషి అనేకమందికి స్ఫూర్తినిచ్చిందన్నారు. సేవ అనే పదానికి ఆయన జీవితం ఒక నిదర్శనం. 75 సంవత్సరాల జీవితం అనుభవాల నిధి అయితే, సేవలతో నిండిన జీవితం ఒక స్ఫూర్తి గ్రంథం. ఆయన ఆరోగ్యంగా, ఆనం దంగా మరెన్నో సంవత్సరాలు జీవిస్తూ సమాజానికి మరింత సేవ చేయాలన్నారు. డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సేవాదీపం ఇంకా ఎన్నో హృదయాలను వెలిగిం చాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీ నారాయణ ఉగాది పండుగకు సంబంధించిన సంప్రదా యాలు, ఉగాది పచ్చడి తాత్విక అర్థం, జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని వివరించారు. ఉగాది పండుగ భారతీయ సంస్కృతిలో ఉన్న గొప్ప విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. విశ్వశ్రీ సాహిత్య సమాఖ్య అధ్యక్షులు గార్లపాటి దామోదర్ నాయుడు మాట్లాడుతూ సాహిత్యం సమాజానికి దిశా నిర్దేశం చేసే శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. నేటి తరానికి సాంప్రదాయ విలువలు, సంస్కృతి, సాహిత్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం అవసరమన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ తాను 75వ జన్మదినోత్సవాన్ని ఉగాది సంబరాలతో కలిపి జరుపు కోవడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సాహిత్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో కథా రచన పోటీలు నిర్వహించగా మొత్తం 175 కథలు అందాయి. వాటిలో ఎంపికైన ఉత్తమ కథలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు జ్ఞాపికలు అందజేసి రచయితలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ దగ్గుబాటి శ్రీహరి రావు, పంచ సహస్రావధాని సరస్వతీ పుత్రులు మేడసాని మోహన్, అమరా హాస్పిటల్ చైర్మన్ గౌరినేని రమాదేవి, దుర్గా ప్రసాద్,కూరపాటి సుధాకర్ చౌదరి, జయరాం ప్రసాద్, దేవ రాజులు, అంకయ్య తదితర సాహితీవేత్తలు, కవులు, రచయితలు, సామాజిక సేవకులు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ముల్లూరు కృష్ణాపురం గ్రామానికి చెందిన ఖాదర్ భాషా కుమారుడు నవాజ్ భాష(19) అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. శాంతిపురంలో వ్యవసాయ బోర్ మెకానిక్గా పనిచేసే అతడు నిన్న రాత్రి సుమారు 11 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో బంధువులు వెతుకుతుండగా ఆదివారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో కృష్ణాపురం గ్రామ సమీపంలోని మామిడి తోటలో నవాజ్ భాష తలకు బలమైన రక్తగాయం తగిలి మామిడి చెట్టు కు ఉరిలో వేలాడుతూ చనిపోయి ఉండడం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు డి.ఎస్.పి పార్థసారథి సీఐ మల్లేష్ యాదవ్, రాళ్ళబూదుగూరు నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం తర్వాత బంధువులకు అప్పగించారు.



## పేదరికం నిర్మూలన విద్యతోనే సాధ్యం

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంగయ్య**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలంటే కేవలం విద్యతోనే సాధ్యపడుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దిద్దు రంగయ్య పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మండలం ఊరందురు హరిజనవాడలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం పరీక్షా సామగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడు తూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చునని సూచించారు. మీరు ఇష్టపడి చదివి ప్రయోజకులు అయినప్పుడు ఇటు తల్లిదండ్రులకి, అటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువస్తాయన్నారు. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని మీ జూని యర్స్ కూడా ప్రయోజకులు కావటానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాలలో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. స్కిల్ డెవలప్మెంట్‌పై కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులకు తమ దీవెనలు అందించారు. కార్యక్రమంలో నరేందర్, వినోద్, అరుణాచలం, సంజీవ ప్రసాద్, చెంచు కృష్ణ, ఢిల్లీ బాబు, మనోజ్ పాల్గొన్నారు.



## భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేయు భక్తులు దేవస్థానం వసతి గదులలో బస చేయు భక్తులు సౌకర్యార్థం ఉచిత బస్సు సౌకర్యం ఈ క్రింది విధంగా ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఈవో బీకే వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత బస్సు ఉదయం 3 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రము 5.30 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కైలాసదనం, గంగా సదనం నుండి 4వ గేటు, రైల్వే స్టేషన్, వరదరాజ స్వామి గెస్ట్ హౌస్, ఆర్టీసీ బస్టాండ్, భక్తకన్నప్ప సదన్, 1వ గేటు, 4వ గేటు నుండి మరల కైలా సదన్, గంగా సదన్‌కు నడపబడును. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు కైలాస సదన్, గంగా సదన్ నుండి 4వ గేటు, 1వ గేటు, ఆర్టీసీ బస్టాండ్ లోపలికి, సర్కిల్, భక్త కన్నప్ప సదన్, 1వ గేటు, 4వ గేటు నుండి కైలాసదన్, గంగాసదన్‌కు నడపబడును. భక్తులు సదరు ఉచిత బస్సు సౌకర్యంను వినియోగించుకొనవలసినదిగా తెలియజేశారు.



## గుట్టు చప్పుడు కాకుండా రేషన్ బియ్యం అక్రమ రవాణా..?

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో ప్రభుత్వం దారిద్ర రేఖకు దిగువ ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో రేషన్ బియ్యాన్ని రేషన్ దుకాణాలలో వినియోగదారులకు బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తారు. ఇదే అదునుగా భావించి సిండికేట్ వ్యాపారస్తులు ప్రజల నివాసాల వద్ద నుండి 17 రూపాయలు నుండి 20 రూపాయలు వరకు ఒక కేజీ రేషన్ బియ్యాన్ని కొనుక్కుంటారు. అభియాన్ని మిల్లర్ల వద్దకు ఆటోలలో, టెంపుల్, బోలోరా వాహనాలలో, రాత్రిపూట తరలించి మిల్లర్లు ఆ బియ్యాన్ని పాలిష్ పట్టి అధిక ధరలకు విక్రయిస్తుంటారు. ఏది ఏమైనాప్పటికీ పోలీసులకు కూడా కళ్ళు కప్పి వారి వ్యాపారాలు సజావుగా చేసుకుంటారు. ఏది ఏమైనాప్పటికీ పలమనేరులో సిండికేట్‌గా మారిన రేషన్ బియ్యం వ్యాపారస్తులకు మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం చేసుకుంటూ లాభాలు ఆర్జిస్తుంటారు. ఈ వ్యాపారస్తులు అక్రమ మార్గాలను ఎంచుకొని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలోని సరిహద్దులో ఉన్న పలమనేరు ప్రాంతాన్ని కేంద్ర బిందువుగా ఉపయోగించు కుంటారు. ఇటు కర్ణాటకకు వెళ్లాలంటే 20 కిలోమీటర్లు పైమాటే, అటు తమిళనాడుకు వెళ్లాలంటే 20 కిలోమీటర్లు పైమాటే యదేచ్ఛగా రేషన్ బియ్యాన్ని వాహనాలలో తరలిస్తుంటారు. బియ్యాన్ని కొను క్కోవడానికి స్కూటర్లలో వ్యాపారస్తు లు ఇళ్ల వద్దకే వచ్చి 17 రూపా యలతో బియ్యాన్ని కొనుక్కొని వెళు తుంటారు. ఈ బియ్యానికి పాలిష్ పట్టి 35 రూపాయల నుండి 45 రూపాయలకు 25 కేజీలు ఒక బ్యాగు చొప్పున ప్యాకింగ్ చేస్తారు. అది మార్కెట్లో ప్రజలకు విక్రయిస్తారు. ఆంధ్రప్రదేశ్లో పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అక్రమ బియ్యాన్ని పై నిగా పెట్టి అరికట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలం అంజిమేడు కృష్ణగిరి కాలనీలో పేద మహిళలకు అండగా నిలిచేందుకు 'షేర్ జీసస్ వర్డ్ మినిస్ట్రీస్' ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. స్పెయిన్‌కు చెందిన రావిరెట్లా ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో, సుమారు 12 కుట్టు మిషన్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. షేర్‌జీసస్ వర్డ్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ జోసఫ్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, నేత్ర సొసైటీ ప్రెసిడెంట్ మేరీ, వెంకటరత్నం, టైలరింగ్ టీచర్ సుమతి, శేఖర్, నాగరాజు పాల్గొన్నారు.



## కృష్ణమూర్తికి ఘన నివాళులర్పించిన బీసీ సంఘాల నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం బిసి సంఘం సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు తమ్మిరెడ్డి పల్లి కృష్ణమూర్తి కి ఆదివారం బిసి సంఘం నాయకులు ధనుంజయ్,రిటైర్ట్ డి ఎస్పీ సుకుమార్ బాబు, గంపల గంగరాజుల ఆధ్వర్యంలో ఘనంఘ సంతాప సభ ఏర్పాటు చేసారు. వారు మాట్లాడుతు నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి లో బిసి సంక్షేమం కోసం న్యాయ పోరాటం చేసిన వ్యక్తి అని, మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేసి ఎందరికో అయన ఆదర్షంగా నిలిచారాని, బిసి సంక్షేమం కోసం బిసిలు నాయకులుగా రాణించాలని ఆయన పోరాటాలు చేశార న్నారు. బోయకొండ చైర్మన్‌గా బోయకులస్థులు గంపల గంగరాజుకు బోయకొండ చైర్మన్ ఇవ్వాలని పాదయాత్ర చేపట్టడం లో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. బిసి భవన నిర్మాణం చేపట్టి ఆయన ఆశయాలు నెరవేర్చలని , బీసీలు ఐకమత్యంతో మెలిగి ఇక రానున్న రోజుల్లో కృష్ణమూర్తి ఆశయాలు నెరవేర్చేందుకు యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. గత ముప్పై సంవత్సరాలు గా అతను తన కుటుంబం కోసం ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ది పొందలేదని, వారి కుటుంబాన్ని బిసి సంఘాలు ఆదుకోవాలని కోరారు. ఈ సంతాప కార్యక్రమంలో మదనపల్లి బిసి సంఘ నాయకులు బెస్త సంఘ నాయకులు రమణ, బంగారు నారాయణ స్వామి, ధనుంజయ, అద్దాల నాగరాజా, న్యాయవాది, శ్రీనివాసులు, జనార్ధన, లక్ష్మయ్య,సీపీఐ వెంకటరమణ రెడ్డి, దొరసామి, రాజశేఖర్, గడిదేశీ వెంకటరమణ, వి.కె.వెంకటరామయ్య, ఉగ్రండం శివప్రకాష్, గండికోట శ్రీనివాసులు, సజ్జద్, చాంద్ బాషా, అల్తాఫ్బాషా, సతీష్ కూమర్ రాజు,బెస్త సంఘం నాయకుడు నగరి సుబ్రహ్మణ్యం బాబు,ఎస్సి జె ఎస్సి నాయకులు విజయ్ ప్రతాప్, ప్రతిమ, చెట్టెమ్మ , ఎస్సి ఎస్టీ, మైనారిటీ బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.





## జనసేన మండల కమిటీ నాయకుల ఆత్మీయ సమావేశం

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జ్ కొప్పులు లావణ్య కుమార్ ఆదేశాల మేరకు జనసేన సత్యవేడు మండల కమిటీ నాయకులు కూరాకుల రూపేష్ ఆధ్వర్యంలో జనసేన మండల కమిటీ నాయకుల సమావేశం జరపడం జరిగింది.జనసేన మండల కమిటీ నాయకుల సమావేశంలో జనసేన పార్టీని సత్యవేడు నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్‌లో పార్టీ కోసం ఒక అడుగు ముందుకేసి మండల స్థాయి నుంచి విలేజ్ స్థాయి వరకు పార్టీని ముందుకు తీసుకెళ్లాలని చెప్పి జనసేన మండల కమిటీ పార్టీ ప్రెసిడెంట్ కూరాకుల రూపేష్ కోరడం జరిగింది.సత్యవేడు హెడ్ క్వార్టర్ లో జరుగుతున్న పరిణామాల గురించి మండల కమిటీ నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన మండల కమిటీ నాయకులు జ్యోతిశ్వర్, మునిశేఖర్, కుమార్, ప్రసన్న, ధనుష్, అనిల్ , జ్యోతి, ముని కుమార్, పవన్ కళ్యాణ్, సతీష్ పాల్గొనడం జరిగింది.

## పోలేరమ్మ జాతర చాటింపుకు ఎమ్మెల్యేకి ఆహ్వానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసిన పోలేరమ్మజాతర చాటింపు కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు అందు కోవాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీని ఆహ్వానించారు. ఆది వారం సాయంత్రం వారు సులూరు పేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం లో ఆమెను మర్యాదపూర్వకంగా



కలిశారు. వారు ఎమ్మెల్యే డాక్టర్ నలవల విజయశ్రీకి శాలవాకప్పి సన్మానించి,మంగళవారం రాత్రి నాయుడుపేట పట్టణంలో జరుగునున్న పోలేరమ్మ జాతర సాటింపు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకు లు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మైలారి రాజశేఖర్, కమిటీ సభ్యులు ఆబోతుల బాబు, నిత్యా కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా కట్టా వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి జన్మదిన



వేడుకలు ఆదివారం నాయుడు పేట పట్టణంలోని మాతృశ్రీ అపార్ట్ మెంట్‌లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహిం చారు. కట్టా వెంకటరమణారెడ్డి భారీ కేక్ కట్ చేసి అభిమానులకు, నాయకులకు పంచిపెట్టారు. ఈ వేడుకలో ఓజిలి మండలంలోని మానమల గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, సర్పంచ్ ఉచ్చూరు జీవనారెడ్డి, మాజీ కురుగొండ సొసైటీ అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి పాల్గొని కట్టా వెంకటరమణారెడ్డికి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ కట్టా వెంకటరమణారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.

## విశ్రాంత ఉద్యోగులకు జ్ఞాపికలు పంపిణీ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పెన్షనర్స్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ చేసి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం సభ్యులను ప్రత్యేకంగా సత్కరించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాతృమూర్తి అంజూరు సరోజినమ్మ జ్ఞాపకార్థం, ప్రతి ఏటా ఆనవాయితీగా ఇస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా విశ్రాంత ఉద్యోగులకు జ్ఞాపకాలు అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి. వెంకయ్య, ఉపాధ్యక్షులు పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి పి.వి. ప్రసాద్, వెంకట రమణయ్య తదితరులు విశేషంగా పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రేపటి నుండి ప్రారంభమయ్యే ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులం దరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసం తో రాయాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తులో ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులు చేసిన కృషి ఫలితాన్ని పరీక్షల ద్వారా చూపించే అవకాశం ఇది కాబట్టి, ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులకు ముందుగానే సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. హాల్ టికెట్ చూపిన విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో విద్యార్థులు ఇబ్బంది పడకుండా పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, నీడ ఏర్పాట్లు మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ, సమయపాలన పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం ఇచ్చి, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి ప్రోత్సహించాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పదో తరగతి విద్యార్థులందరికీ మంచి ఫలితాలు రావాలని ఆకాంక్షించారు.

## కట్టా వెంకటరమణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజా సంఘాల నాయకులు చాపల వెంకటేశ్వర్లు



**ఓజిలి, మేజర్‌న్యూస్:**

నాయుడుపేట పట్టణంలోని మాతృశ్రీ అపార్ట్‌మెంట్‌లోని తన నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు చాపల వెంకటేశ్వర్లు విచ్చేసి, కట్టా వెంకటరమణారెడ్డికి శాలువా కప్పి, పూలమాలతో సత్క రించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కట్టా వెంకటరమణారెడ్డి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకలో పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షల వెల్లువ కురిపించారు.

# పోలేరమ్మ జాతరను విజయవంతం చేయండి

### ప్రజా సంఘాల నాయకులు చాపల వెంకటేశ్వర్లు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేటలో ప్రసిద్ధి గాంచిన నాయుడుపేట గ్రామదేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను భక్తులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు చాపల వెంకటేశ్వర్లు కోరారు.ఆదివారం విన్నమాల పెద్దకాపుకు తాంబూలాల ప్రదాన కార్యక్ర మంలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమే 5, 6 తేదీల్లో జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుందని తెలిపారు. ఏప్రిల్ 17న మొదటి చాటింపుతో ప్రారంభమయ్యే ఈ వేడుకల్లో భాగంగా, మే 5న నిలుపు ఉత్సవం, మే 6న ప్రధాన జాతర జరుగుతాయని వివరించారు. జాతర ఎటువంటి అవాంతరాలు లేకుండా దిగ్విజయంగా పూర్తి కావాలని, భక్తులందరూ స్వచ్ఛందంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# అన్నమయ్య సంకీర్తనలతో పులకించిన సప్తగిరులు



**తిరుమల మేజర్ న్యూస్,** పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతిని పురస్కరించుకుని తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ఆవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఊంజల్‌సేవలో నిర్వహించిన సప్తగిరి సంకీర్తనల గోష్టిగానంతో సప్తగిరులు పులకించాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అహోల మఠం 46వ మఠాధిపతి శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామిజీ అనుగ్రహభాషణం చేశారు. అన్నమయ్యకు, వారి ఆచార్యపీఠమైన అహోల మఠానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. అన్నమయ్య విద్యాభ్యాసం, వేదశాస్త్రాల అధ్యయనం ఇక్కడే సాగిందని చెప్పారు. అహోబిలం శ్రీ నరసింహస్వామివారి అనుగ్రహంతో శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు దీక్ష పొం మంత్రోపదేశం పొందారని వివరించారు. ఈ మంత్రోపదేశంలోని 32 బీజాక్షరాలతో అన్నమయ్య 32 వేల సంకీర్తనలు రచించారన్నారు. అనంతరం అహోబిల మఠం తరపున తాళ్లపాక అన్నమయ్య విగ్రహానికి వస్త్రం సమర్పించారు. టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి స్వామీజీని శాలువాతో సత్కరించి ఆ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ అన్నమాచార్యుల వారి వర్ధంతిని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. 1975లో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టును ప్రారంభించినప్పటి నుండి దాదాపు మూడు వేల సంకీర్తనలను రికార్డు చేసి ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసినట్లు చెప్పారు. అమెరికా దేశంలోని దాదాపు వెయ్యి ఆలయాల్లో అన్నమాచార్యుల సంకీర్తనలను గానం చేస్తున్నారన్నారు. అన్నమాచార్యులు పామరులకు కూడా అర్థమయ్యే భాషలో సంకీర్తనలు రచించారని తెలిపారు. ప్రస్తుత ఆధునిక సమాజానికి అన్నమయ్య సంకీర్తనలు ఎంతో అవసరం ఉందని తెలియజేశారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన వివిధ సంకీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సింగపూర్ మరియు



వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భజన బృందాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరగా టీటీడీ తరపున తాళ్లపాక వంశీయులను అదనపు ఈవో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్, డైరెక్టర్ లత, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆత్మ గౌరవం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీ రాములు

## ఆయన విగ్రహ ప్రతిష్ట ఆంధ్రుల ఆత్మ గౌరవ ప్రతీక
## విగ్రహ ప్రతిష్టకు విజయవాడకు తరలిన నాయకులు
## జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్ న్యూస్** తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణార్పణ చేసిన గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములు అని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని విజయవాడలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లిస్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైసెలి పేరిట ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 58 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణను పలమనేర్ నుంచి పలువురు నాయకులు ప్రత్యేక వాహనాల్లో ఆదివారం రాత్రి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక బజారు వీధి నుంచి బయలుదేరిన వాహనాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులపాటు పోరాటం చేసి





ప్రాణాలను అర్పించినందుకు ప్రతీకగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రపంచ స్థాయి రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయడం మనందరి ఆత్మగౌరవానికి ప్రతిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, ఆర్యవైశ్య మండలి సెక్రటరీ సేగు రెడ్డప్ప, సత్య ప్రకాష్, విశ్వనాథం శెట్టి .. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్య ప్రజా పరిష్కార వేదిక

**శాంతిపురం మేజర్ న్యూస్**

సోమవారం(16-03-2026) అనగా సోమవారం శాంతిపురం తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తాసిల్దార్ ప్రకాష్ బాబు వారి ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించ పడుతుందని తాసిల్దార్ ప్రకాష్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై నేరుగా వినతులు తాసిల్దార్ ప్రకాష్ బాబుకు సమర్పించవచ్చు. అని తెలిపారు